## జిల్లా అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చేయండి : ఎంపీ బైరెడ్డి శబరి

**నంద్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధిః** నందా ్యల జిల్లా సమగ్రాభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూడాలని నంద్యాల జిల్లా కలెక్టరు జి రాజకుమారిని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టరు జి రాజకుమారితో నంద్యాల ఎంపీ, లోక్ సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి సమావేశమయ్యారు. జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాది హామి పథక నిధులు సకాలంలో ఉపయోగించకుంటే వచ్చే ఏడాది నిధులు తగ్గిస్తుందని, ఉపాధి కూలీల పనులతో పాటు ఇతర పనులు చేపట్టే వారు సకాలంలో పనులు పూర్తిచేయాలని పనులు అలస్యమయితే నిధులు రాలేదని, మళ్లీ ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని గ్రామ పంచాయితీ తీర్మాణం పొందిన పనులు మాత్రమే చేసేందుకు అనుమతి ఉంటుందని కలెక్టరు స్పష్టం చేశారు. ఎంపీ బైరెడ్డి శబరి ప్రత్యేక చొరవతో జిల్లా వ్యాప్తంగా హిందూ స్మశాన వాటికల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులకు కృషిచేస్తున్నారని గతం కంటే అదనంగా నిధులు ఖర్చుచేసి జిల్లాలో వందశాతం స్మశాన వాటికలను అభివృద్ధి చేద్దాం అని కలెక్టరు పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేలకు నిధులలో సమాన వాటా కేటాయించి అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దామని కలెక్టరు జి రాజకుమారి ఎంపీ బైరెడ్డి శబరిలు సమాలోచనలు చేశారు.




# కర్నూలు | నంద్యాల వార్త

23 అక్టోబర్ , 2024 బుధవారం పేజీలు 4


## ధర్మాస్పత్రిలో.. వాట్సాప్ ప్రదమ చికిత్సలు..!

- అన్ని హంగులు ఉన్న చికిత్సలు నిల్
- 108 వాహానంలో కర్నూలుకు వెళ్ళాలని రెఫర్

**నియోజకవర్గ ప్రజలకు నిత్యం వైద్యం అంధించేందుకు పట్టణంలో కోట్లాది రూపాయలతో అన్ని హంగులతో ప్రభుత్వ వైద్యశాలను నిర్మించారు. అయితే అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న సామెత లాగా ప్రజలకు అన్ని వేళలలో వైద్య సేవలు అంధించాల్సిన డాక్టర్లు అందుబాటులో లేక పోవడంతో రోగులు, గర్భవతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**






**నందికొట్కూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి గర్భవతులు చికిత్స మరియు కాన్పులకు కొరకు ధైర్యంగా వెళ్ళి చికిత్సలు చేయించుకునే వారు ఎందుకంటే గతంలో ఈ ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది సేవలు అలాంటివి. ఇప్పుడు ఆస్పత్రి పేరు చెప్పగానే వాట్సాప్ సేవలు అంటు పెదవి విరుస్తున్నారు. ఆస్పత్రి బయటి నుండి చూడడానికి సుందరంగా ఉన్న చికిత్సలలో వెనుకబడి వుంది. మహిళలకు డెలివరి అంటేనే పునర్జన్మతో సమానం డెలివరికి ముందు భయాలు, ఆంధోళనలు ఉంటాయి. రాత్రులందు హాస్పటల్కు వస్తే సంభంధిత గైనకాలజిస్టు వైద్యులు అందు బాటులో ఉండరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రులందు చికిత్స కోసం వచ్చిన గర్భవతులను డూటిలో ఉన్న నర్స్ వివరాలు తెలుసుకొని వాటిని వాట్సాప్లో సంభంధిత డాక్టర్ పంపితే వాటిని చూచి తాత్కాలిక చికిత్సలు వాట్సాప్లోనే సూచనలు చేసి వెంటనే కర్నూలుకు వెళ్ళాలని వచ్చిన 108 వాహానంలోనే పంపుతున్నారని పలువురు ఆరోపించారు. ఒక వైపు ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని ప్రచారం చేస్తున్న స్తానిక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కొంత మంది ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి వేలాధి రూపాయులు ఖర్చు పెట్టుకుంటున్నారని తెలిసింది. నియోజకవర్గ స్తాయిలో చేయాల్సిన గళ్ళ పరీక్షను కేవలం పట్టణంలోని వారికే చేస్తామని సిబ్బంది చెపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఎక్స్ రే తీసేందుకు ఉద్యోగి మాత్రమే ఉన్నాడని అతనికి వేలలో జీతం చెల్లిస్తున్నారే కాని ఎక్స్ రే పరికరం మాత్రం లేదని చర్చించుకుంటున్నారు. ప్రతి నెల జరిగే అభివృద్ధి కమిటీ సమావేశంలో అధికారులు సమస్యలపై చర్చించడమే కాని అవి పరిష్కారం కావడంలేదని తెలిసింది. కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు జోక్యం చేసుకొని ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అంధించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉబికిన.. పాతాళగంగా..!

- పులికనుమ రిజర్వాయర్ పైపులైన్ లీకేజీ..
- భారీగా ఎగసిపడుతున్న నీరు ఉధృతి..
- పొలాల్లోకి వెళ్తున్న నీరు.. వృధా నీటితో.. నిండిన పంటపొలాలు..
- ఆందోళన చెందుతున్న రైతులు..



**తుంగభద్ర నది నుండి ఎత్తిపోతల పథకం ద్వారా పులికనుమ రిజర్వాయర్(చెరువు)కు నీరు పంపింగ్ చేస్తున్న పైప్‌లైన్‌కు లీకేజీఏర్పడింది..దీంతో భారీగా నీరు ఎగసిపడుతోంది.. ఉధృతికి పాతాళగంగా పొంగినట్లు కనిపిస్తోంది.. ఎగసిపడుతున్న నీరుపొలాల్లోకి వెళ్తుండడంతో పంటపొలాలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు..కాగా మంగళవారం తుంగభద్ర నది సమీపంలోని సాతనూరు వద్ద నున్న పంప్‌హౌస్‌కు సమీపంలో రైతుల పొలాల్లో నుండి రిజర్వాయర్‌కు వెళ్తున్న భారీ పైపులు లీకుకు గురి అయ్యాయి..**



**కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త** పులికనుమ ప్రాజెక్టు కింద కోసిగి సమీపంలో నిర్మించిన ఈ ప్రాజెక్టుకు సంబందించి సుమారు 26,400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా దాదాపు 1.23 టియంసీల నీరు నిల్వ ఉండేలా ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది..కాగా గతంలో కూడా ఈ పైప్‌లైన్లు లీకేజీ కావడంతో వీటి స్థానంలో డిఐ పైపులను వేసి ఇంజనీర్లు చేతులుదులుపుకున్నారు..అయితే ప్రస్తుతం నదిలో నీరు ఉధృతంగా పారుతుండడంతో మోటర్లు ద్వారా నీటిని పంపింగ్ చేపట్టారు.. సాతనూరు సమీపంలోని తుంగభద్ర నది నుండి మొదటి దశ ఉంటుంది.. అక్కడి నుండి సజ్జలగుడ్డం సమీపంలోని రెండో దశ పంపుహౌస్ నుండి పులికనుమ చెరువులోకి నీరు పంపింగ్ చేయాల్సి ఉంటుంది.. కానీమొదటి దశలోనే పంపింగ్ పైపులు ఒత్తిడికి తట్టుకోలేక లీక్ అవుతున్నట్లు తెలుస్తోంది..కానీ అధికారులు మాత్రం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ్నట్లు తెలుస్తోంది.. పైపు లీక్ కావడంతో రిజర్వాయర్‌లో పడాల్సిన నీరువృధాగా పారుతోంది.. ముఖ్యంగా జంపాపురం, సాతనూరు పొలాల్లో ఏర్పాటు చేసిన పైపులైన్ లీకేజీ అయి ఎగసిపడుతుండడంతో నీరు వృధాగా పొలాల్లోకి పారుతున్నాయి..ఈ నీటి ఉధృతికి వేసిన పంటలు కొట్టుకుని పోయాయని రైతులు ఆందోళన పడుతున్నారు...ముఖ్యంగా చేతికొచ్చిన మిర్చి, పత్తి పంటలు నేలకొరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు..ఇప్పటికైనా నీటిపారుదల శాఖ అధికారులు తేరుకుని సాగునీరు వృధా కాకుండా చర్యలు తీసుకుని ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు..

### సైబర్ నేరగాళ్ల..
## మాయలోపడి మోసపోకండి

**నంద్యాల, అక్టోబరు, 22,ప్రభాతవార్తప్రతినిధి** మహిళలు సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోస పోవద్దని జిల్లా యస్‌పి అదరాజ్ సింగ్ రాణా పిలుపు నిచ్చారు. మంగళవారం నంద్యాల మహిళ పోలీసు స్టేషన్ అద్వర్యంలో 112మరియు 1930 టోల్ ఫ్రీ నంబరులపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యస్‌పి హాజరై వాటికి సంబందించిన వాల్ పోస్టులను అవిస్కరించారు. ఈ సందర్భముగా యస్‌పి మాట్లాడుతు మహిళలు చిన్నపిల్లఉ మరియు ఇతరులు ఎవరైనా బాల్యవివాహాలు ,వరకట్న వేదింపులు .లైంగిక వేదింపులు ర్యాగింగ్ ఈవ్‌టీచింగ్.గృహ హింస అవమానానికి గురి చేయడము బెదిరి ంచడము మొదలుకు వాటి వలన ఇబ్బంది పడినట్లయితే మరియు సోషియల మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా అనగా ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ఎక్స్ వాటి ద్వారా సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోయి ఉంటే వెంటనే 112,మరియు 1930 టోల ఫ్రీ నంబరుకు ఫోన్ చేసిన ఎడల నంద్యాల పోలీసులు మీరు రక్షణగా ఉంటారని చెప్పారు.ఈ అవగామణ కార్యక్రమం అటోలకు పోస్టర్లు అతికించడ ఉ ద్వారా మాత్రమే కాకుండా అన్ని కళాశాలలు పాఠశాలలు ముఖ్యమైన కూడళ్ల రైల్వే స్టేషన్ బస్టాండులలో అంటించాలన్నారు. నంద్యాల మహిళా పోలీసు స్టేషన్ అదికారులు వారి సిబ్బంది సహాయంతో అవగామణ కార్యక్రమాలు నిరంతరము చేపట్టడము జరుగుతుందని చెప్పారు. జిల్లా ప్రజలుఈ అవకాశమును సద్వినియోగము చేసుకుని పోలీసు వారి సేవలను కోరవచ్చునని నిరంతరం నంద్యాల పోలీసులు ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటారని యస్‌పి చెప్పారు. ఈకార్యక్రమంలో మహిళా పోలాసు స్టేషన ఇస్పెక్టరు జయరాములు వారి సిబ్బందిని యస్‌పి అబినందించారు.



### గురుకుల పాఠశాలలో శిథిలావస్థకు చేరిన..
## మంచి నీటి ట్యాంకు..!

- సిమెంట్ రాలిపోవడంతో తేలిన ఇనుప కడ్డీలు
- నాలుగు పిల్లర్లు కూలడానికి సిద్దంగా ఉన్న ట్యాంకు





**ఆలూరు మండలంలోని అరికెర గురుకుల పాఠశాలలోని మంచి నీటి ట్యాంకు సిమెంట్ పెచ్చులూడిపడి ఇనుప కడ్డీలు తేలిపోయి కూలడానికి సిద్దంగా ఉంది. మండల పరిధిలో అరికెర గ్రామ సమీపంలో బీఆర్ అంబేద్కర్ గురకుల పాఠశాలలో దాదాపు 650 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. హాస్టల్ స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు మంచి నీటి ట్యాంక్‌ను నిర్మించకుండా నాసిరకంగా నిర్మించడంతో 30ఏళ్లకే నాలుగు పిల్లర్లు పెచ్చులూడడమే కాకుండా ట్యాంకు పై భాగంలో కూడా చీలికలు వచ్చాయి. ట్యాంకు పూర్తిగా నిండితే పిల్లర్లలో కదలికలు వస్తున్నాయని అక్కడ మేం సాయంత్రం పూట చదువుకుంటుటూ ఆటలాడుకుంటామని ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు**

**ఆలూరు రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త:** ట్యాంక్‌ను ఎప్పుడు శుభ్రం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి అని విద్యార్థులు తెలుపుతున్నారు. అలాగే పాఠశాల ఆవరణంలో ఉన్న రెండు చేతిబోర్లలో ఒకటి స్నానానికి మరొకటి వంట చేయడానికి ఉపయోగిస్తున్నారని వాటిలో రెండు చేతి బోర్లు కూడా చెడిపో యాయని విద్యార్థులు తెలుపుతు న్నారు. ఇందులో ఇబ్బందులు కలిగిన పిల్లల స్నానాలకు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది. పాఠశాల ఆవరణంలో మంచినీటి ఫైప్‌లైన్ పది గ్రామాలకు నీరు అందిస్తున్న అధికారులు విద్యార్థులకు మాత్రం బోరు నీరు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతు న్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న ఫైప్‌లైన్ నుండి పాఠశాలకు తాగునీటికి ప్రత్యేక ఫైప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే కేవలం రూ.2లక్షల నుండి రూ.3లక్షలతో విద్యార్థులకు శాశ్వతంగా తాగు నీటిని పరిష్కారం చేయవచ్చునని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. అలాగే కూలడానికి సిద్దంగా ఉన్న ట్యాంక్‌ను వెంటనే కూల్చివేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. కూల్చిన ప్రదేశంలో అండర్ గ్రౌండ్ స్టోరేజి ట్యాంకును నిరి ్మంచాలని వారు కోరుతున్నారు. అలాగే విద్యార్థులు రాత్రివేళ బయటకు పోకుండా ప్రహరి గోడను నిర్మించాలని తల్లిదండ్రులు కోరు తున్నారు. అలాగే మారుమూల అయినటువంటి హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ ఒక్కసారైనా తనిఖీ చేయాలని మౌలిక వసతులు ఎలా ఉన్నాయని పరిశీలించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మా డిపో.. మా ఇష్టం..!

- : విద్యార్థులపై డిపో అధికారుల అసభ్యపదజాలం
- : 5.30గంటల బస్సు సాయంత్రం 7.30గంటల తరువాతే
- : ఆత్మకూరు డిపోలో 6గ్రామాల విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఆర్‌టిసి అధికారులు
- : కొక్కెరెంచ, సిద్దాపురం విద్యార్థినీ, విద్యార్థులకు తప్పని.. ఆర్‌టిసి కష్టాలు




**ఆర్‌టిసి చక్రం ప్రజాప్రగతికి చిహ్నం... ఆర్‌టిసిలో ప్రయాణం చేయండి సురక్షితంగా గమ్యస్థానం చేరండి అంటూ తెగ నినాదాలు చేస్తున్న ఆత్మకూరు ఆర్‌టిసి డిపో అధికారులు ఆ నినాదాలకు ఏ మాత్రం పొంతన లేకుండా ఇష్టానుసారంగా బస్సులను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్న సంఘటన ఆత్మకూరు ఆర్‌టిసి డిపోలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే...**

2లో

**ఆత్మకూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:** ఆత్మకూరు ఆర్‌టిసి డిపో నుంచి సాయంత్రం 5.30గంటలకు కొక్కెరెంచకు వెళ్లాల్సిన విద్యార్థి బస్సు రాత్రి 7.30గంటలు దాటిన బస్టాండ్‌లో కనిపించదు. ఈ రూట్లో దుద్యాల, కొత్తమాదుగుల, చెలిమిల్ల, లింగాల, నాగంపల్లి, కొక్కెరంచ ఈ 7 గ్రామాల నుంచి సుమారు 40మందికిపైగా విద్యార్థీనీ, విద్యార్థులు ఆత్మకూరులోని ప్రభుత్వ, ప్రవేట్ విద్యా సంస్థలో చదువుతున్నారు. వీరందరికి బస్సు పాసులు ఉన్నాయి. సాయంత్రం 5.30గంటలకు బయలు దేరాల్సిన కొక్కెరంచ సర్వీసు కోసం 2గంటల పాటు విద్యార్థులు బస్టాండ్‌లో నిరీక్షించి నిరసపడి పోతున్నారు. ప్రస్తుతం పరిస్థితిలో పట్టపగలే విద్యార్థీనీలపై ఆగాత్యాలు జరుగుతున్న క్రమంలో ఆత్మకూరు నుంచి కొక్కెరంచకు వెళ్లే అమ్మాయిల భద్రతపై విద్యార్థుల తల్లి దండ్రులు భయం దోళనలు చెందుతున్నారు.





### ప్రభుత్వ కళాశాలలో భవనం పెచ్చులూడి..
## విద్యార్థులకు గాయాలు





**ఆళ్లగడ్డ, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భవనం పైకప్పు పెచ్చులూడి విద్యార్థినులపై పడ్డాయి. ఈఘటనలో ఇద్దరు విద్యార్థినిలు గాయపడ్డారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న శ్వేత అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడగా మరోకరికి స్వల్పగాయాలయ్యాయి. ఉదయం స్టడి అవర్ క్లాసు రూంలో దాదాపు 30 మంది విద్యార్థులు ఉండగా ఈఘటన సంబవించింది. భయాందోళనతో విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. కళాశాల సిబ్బంది విద్యార్థినిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కర్నూలు మెడికల్ కళాశాలలో ర్యాగింగ్..!

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** కర్నూలు మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేగింది. సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ చేస్తున్నారని సామాజిక మాద్యమాల్లో ప్రచారం జరుగుతుంది. ఈఘటనపై కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ స్పందించారు. తమదృష్టికి ర్యాగింగ్ జరిగినట్లు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, సోమవారం రాత్రి ఉమెన్స్, మెన్స్ హాస్టళ్లను తనిఖీ చేశానని తెలిపారు. ఏవరైనా సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల ్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జూనియర్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈఘటనపై కమిటీని ఏర్పాటు చేశామని విచారణలో ర్యాగింగ్‌కు పాల్పడినట్లు తెలితే సీనియర్ విద్యార్థులను హాస్టల్ నుండి సస్పెండ్ చేస్తామని తెలిపారు.




## పుల్లగుమ్మిలో పర్యటించిన డోన్ పత్తికొండ ఎమ్మెల్యేలు

**వెల్దుర్తి, అక్టోబర్22, ప్రభాతవార్త** మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో మంగళవారం డోన్, పత్తికొండ ఎమ్మెల్యేలు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కెఇ శ్యాంబాబులు పర్యటించారు. మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కుటుంబానికి అత్యంత ఆప్తులైన మురసాని కుటుంబీకులు నాగేశ్వం ‍రెడ్డి, రఘురెడ్డిలతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేలు కోట్ల, కెఇలకు పూలు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని మురసాని కుటుంబీకుల శుభకార్యానికి వారు హాజరయ్యారు. మండలంలోని ఆయా గ్రామాల తెదేపా నాయకులను వారు పలకరించారు. ఈ కార్యక్రమంలో పుల్లగుమ్మి మురసాని నాగేశ్వరరెడ్డి, రఘురెడ్డి, యల్.నగరం విజయ మోహన్‌రెడ్డి, బోయినపల్లి యన్. కాంతారెడ్డి, పుల్లగుమ్మి రమణారెడ్డి, రత్నాపల్లి క్రిషా రెడ్డి, దిలీప్‌కుమాం ‍రెడ్డి, ఆనంద్, డీలర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ స్థానం మార్పుకు గుర్తించిన స్థలాలను పరిశీలిస్తాం

**– జిల్లా కలెక్టరు జి రాజకుమారి**

**నంద్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలో బొమ్మలసత్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలం నుంచి మార్పుకు గుర్తించిన ప్రదేశాలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టరు జి రాజకుమారి సంబంధిత అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్ట రేట్ చాంబర్‌లో అంబేద్కర్ విగ్రహ స్థానం మార్పు స్థలాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఆర్వో ఏ పద్మజ, ఆర్డీఓ మల్లిఖార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఉన్న స్థలం నుంచి మార్పుకు గుర్తించిన స్థానిక చిన్నచెరువు, మున్సిపల్ టౌన్ హాల్ ప్రదేశాలను పరిశీలిస్తా మన్నారు. వివిధ సంఘాలు ఇచ్చిన ప్రతిపాదనలను కూడ పరిగణలోకి తీసుకుని విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు.



### అప్పుల బాధతో..
## వలస కూలీ ఆత్మహత్య..!

**పెద్దకడుబూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెచ్ మురవని గ్రామానికి చెందిన ఉప్పర చిన్న రంగయ్య(40) అప్పులు పెరిగి కుటుంబ పోషణ కోసం కర్ణాటకకు వలస పోగా అక ్కడ జీవితం మీద విరక్తి చెంది మంగళవారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు విలేకర్లకు తెలిపారు. మృతుడు రంగయ్య గత నాలుగైదురోజుల క్రితమే భార్య, పిల్లలతో బ్రతుకుదెరువు కోసం కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో పత్తి సుగ్గికి వెళ్లారని అంతలోనే ఆత్మహత్య చేసుకోవడం గ్రామస్తులను కలచివేసింది. వలస కూలీ రంగయ్య మరణవార్త విని గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పత్తి సుగ్గికి వెళ్లి డబ్బు సంపాదించుకుని తిరిగి వస్తానని చెప్పి ఇలా శవమై గ్రామానికి రావడం చూసి బంధువులు, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఆత్మహత్య చేసుకున్న రంగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు ఉన్నతాధికారులను కోరారు.



## మా డిపో.. మా ఇష్టం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒక గంటలోగ ఇంట్లో ఉండాల్సిన విద్యార్థులు రాత్రి 8.30గంటల తరువాత ఇంటికి చేరడం పట్ల ఆర్టిసి అధికారులపై మండిపడుతున్నారు. ఇదే పరిస్థితి సిద్దాపురం పాఠశాల విద్యార్థి బస్సుకు కూడా ఏర్పడింది. ఉదయం 8గంటలకు సిద్దాపురం గ్రామానికి వెళ్లాల్సిన బస్సు ఉదయం 6గంటలకు విద్యార్థులు నిద్రలేవకముందే వెళ్తుంది. తిరిగి సాయంత్రం 4గంటలకు రావాల్సిన బస్సు రాత్రి 7గంటలకు చేరుతుంది.

ఇదిలా ఉంటే 5.30గంటలకు బయలుదేరాల్సిన బస్సు సమస్యపై ఆత్మకూరు కంట్రోల్‌లో ఉన్న అధికారులను విద్యార్థులు ప్రశ్నించగా మీకు కొక్కెరెంచకు రోడ్లు బాగలేవని కొత్తరోడ్డు మంజూరు చేసిన్నప్పుడు చూస్తామని ఒక్కసారి, డ్రైవర్, కండెక్టరుల కొరత ఉందని మీరే సొంతంగా డ్రైవర్, కండెక్టర్లను ఏర్పాటు చేసుకుంటే అప్పుడు ఆలోచిస్తామని కంట్రోలర్ అధికారులు విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని సంబందిత విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను కంట్రోల్ పాయింట్‌లో ఉన్న అధికారులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళరని మా డిపో.. మా ఇష్టం.. మేము పంపించిన్నప్పుడే మీరు వెళ్లాలి అనే నిర్లక్ష్య దోరణితో విద్యార్థుల పట్ల నియంతలాగ వ్యహరిస్తున్నారు. ఆర్టిసి నిర్వహకులు తమ పద్దతి మార్చుకోకపోతే డిపోను ముట్టడించి ఆందోళనకు దిగాల్సి వస్తుందని మంగళవారం రాత్రి విద్యార్థులు డిపో కంట్రోలర్ పాయింట్ వద్ద హెచ్చరించారు.

**ఈ విషయంపై ఆత్మకూరు డిపో మేనేజర్ మహేంద్రుడును ప్రభాతవార్త వివరణ కోరగా...** సిద్దాపురం, కొక్కెరెంచ వెళ్లాల్సిన బస్సుల సమయాన్ని ఎలాంటి మార్పు చేయలేదని అన్నారు. కొక్కెరెంచ తిరిగి వస్తున్న విద్యార్థి బస్సు టయర్ ఫంచర్ కావడంతో కాస్తా ఆలస్యం మైందని అన్నారు. ఎందుకు విద్యార్థులు డిపోలో ఈ సమయం వరకు ఉన్నారని సిబ్బందిని ప్రశ్నించగా బస్సు వచ్చే క్రమంలో ఆలస్యం మైందని సమాదానం చెప్పారని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఆర్టిసి సిబ్బంది నిర్లక్ష్యమైన సమాదానం చెబుతే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత సంవత్సరం నుంచి విద్యార్థుల బస్సులు సమయపాలన పెరిగిందని అన్నారు. గతంలో 7.30గంటల వరకు విద్యార్థి బస్సులు గ్రామాలకు తిరిగేవని, గత సంవత్సరం నుంచి రాత్రి 9గంటల వరకు విద్యార్థుల బస్సులు తిరగడం జరుగుతుందని ఆత్మకూరు ఆర్టిసి డిపో మేనేజర్ ప్రభాతవార్తకు చరవాణి ద్వారా మంగళవారం సమాచారం అందించారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం




**మాధవరం(మంత్రాలయం), అక్టోబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం సర్కిల్‌వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయంసిఐ పుల్లెం రామాంజులు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు చెట్నహళ్ళి గ్రామానికి చెందిన రాముడు అనేవ్యక్తి ఓ వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నామన్నారు. వీరివద్దనుండి 15 బాక్సుల మద్యం మొత్తం 1140 మద్యం పాకెట్లు పట్టుకున్నామన్నారు. వ్యక్తిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలియజేశారు. వీరివెంట ఎస్ఐ విజయ్‌కుమార్ సిబ్బంది వీరేష్, భాస్కర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## డిఈఓ ఆదేశాలను పట్టించుకోని హెచ్‌ఎంలు

**ఆదోని, అక్టోబరు 22, ప్రభాతవార్త**



డిఈఓ ఆదేశాలను పట్టించుకోకుండ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉప విద్యాధికారులు, అన్ని మండలాల విద్యాధికారులు వ్యవహరించారని వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ అధికారులకు తెలియపరిచి జీఓను జారీ చేసిందని దానికి అనుగుణంగా జిల్లా విద్యాధికారి అన్ని పాఠశాలల్లో వాల్మీకి జయంతిని నిర్వహించి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు తెలియపరచాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కానీ మన ప్రధానోపాధ్యాయులు మాత్రం డిఈఓ ఇచ్చిన ఆదేశాలను తుంగలో కలిపి ఇదేం మనకు లెక్కలో లేదు మమ్మల్ని ఎవరు ఏమి చేస్తారులే ఇవన్నీ మనకు మామూలే అని వ్యవహరిస్తూ కొన్ని పాఠశాలల్లో జయంతిని జరుపుకున్నారన్నారు. చాలా పాఠశాలల్లో మాత్రం ప్రధానోపాధ్యాయులు మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించుకోలేదన్నారు. డిఈఓ ఆదేశాలను తిరస్కరించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం తరుపున లీగల్ యాక్షన్ తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

**-ఎమ్మార్వో ధోని అల్ ఫ్రేడ్**

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** రీసర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఎమ్మార్వో దోని ఆల్‌ఫ్రెడ్ అన్నారు. మండలంలోని బోధనం గ్రామంలో మంగళవారం భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూ సమస్యలున్న రైతులు గ్రామ సభలు వినియోగించుకోవాలని మీ సమస్యలను రాతపూర్వకంగా తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈగ్రామసభ నందు పట్టాదారు పాసుబుక్కు పేరు మార్పుకొరకు 20 ఆర్జీలు, జాయింట్ ఎల్పిఎం సబ్‌డివిజన్ కొరకు 25 ఆర్జీలు, విస్తీర్ణం మార్పుకొరకు 35 ఆర్జీలు, సవరణ కొరకు 3 ఆర్జీలు మొత్తం 84 ఆర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. ఈగ్రామ సభలు మంగళవారం నుండి నవంబర్ 5వ తేది వరకు అయా గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. మండల ప్రజలు ఈగ్రామ సభలను వినియోగించుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, మండల సర్వేయర్ పర్విన్, గ్రామ సర్వేయర్ జావిద్ వుశేన్, విఆర్వో మద్దిలేటి, తలారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినీల ఎంపిక

**- విద్యార్థులను అభినందించిన అధ్యాపకులు**

**ఆదోనిలీగల్, అక్టోబర్22, ప్రభాతవార్త;** ఆదోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-19లో రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ వి.సంజన, అధ్యాపకులు తెలిపారు. ఈ మేరకు కళాశాల వ్యాయామ అధ్యాపకులు కె.చిట్టిప్రసాద్, గ్రంథాలయ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.గోవిందరాజులు, జంతుశాస్త్ర అధ్యాపకులు జి.బి.వేదావతి, ఇతర అధ్యాపకులు విద్యార్తులను అభినందించారు. విద్యార్థిని రజని, స్టేట్ త్రోబాల్‌కు సెలెక్ట్ అయ్యిందని, పవిత్ర అనే విద్యార్థిని ఖోఖో, విద్యార్థిని సునీత కబడ్డీ, విద్యార్థిని లక్ష్మి ఫుట్‌బాల్, విద్యార్థిని సురేఖ బ్యాట్మింటన్, విద్యార్థిని ఇందు సాఫ్ట్‌బాల్, విద్యార్థిని సౌమ్య త్రోబాల్, 100 మీటర్ల రన్నింగ్ రేస్‌కు ఎంపికయ్యారని చెప్పారు. తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.



## రైతుకు పాము కాటు-తప్పిన ప్రమాదం

**పత్తికొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని జూటూరు గ్రామానికి చెందిన వడ్డే కోసిగి నరసప్ప అనే రైతు మిరప చేనుకు నీళ్ల కట్టేందుకు మంగళవారం ఉదయం 10గంటల సమయంలో వెళ్లారు. మోటారుకు నీళ్లు రావడం లేదని ఫుట్‌బాల్‌కు ఏమైన అడ్డం పడిందా అని చూసే క్రమంలో ఫుట్‌బాల్‌లో పాము ఉంది అది చూసి గమనించే లోపు రైతు వడ్డే నరసప్ప చేతికి పాము కాటు వేసింది. హుటాహుటిన పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన పాము కాటుకు వైద్యం చేశారు. పాము కాటు వేసిన వెంటనే రావడం వలన పెద్ద ప్రమాదం ఏమీ లేదని కానీ 48గంటలు గడిచేంతవరకు ఏమీ చెప్పలేమని తెలిపారు.



## భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

**కొత్తపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని తహశీలాద్ర్ ఉమారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రం రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల వినతుల సీ్వకరణ గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో 50 రైతుల సమస్యలు రాతపూర్వకంగా వినతులు అందాయన్నారు. విఆర్వోలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ పెద్దన్న, జడ్పీటిసి సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైతులు వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**బనగానపల్లె, అక్టోబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం, బనగానపల్లె రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి మరియు శాస్త్ర సాంకేతిక పురోగతి గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. పలు పంటల్లో ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించి వాటికి పరిష్కారాలు సూచించడం జరిగిందన్నారు. ప్రధానంగా వరిలో ఇప్పుడు అగ్గి తెగులు మరియు దోమపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండడం వల్ల వాటికి సంబంధించిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా వరిలో ఎలుకల వల్ల జరిగే నష్టాన్ని అరికట్టడం కొరకు ఎలుకల మందును రైతులకు ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. అలాగే మందు తయారుచేసే విధానం గురించి తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సెరికల్చర్ ఆఫీసర్ పరమేశ్వరమ్మ, ఆర్ఎస్‌కే సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ సీటు సాధించిన విద్యార్థి

**బనగానపల్లె, అక్టోబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న యూటీఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు సత్యప్రకాష్, జక్కుల విజయ కుమారుడు కొమ్మలపాటి బెన్ను శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల తిరుపతి నందు ఎంబీబీఎస్ సీటును పొందారని తెలిపారు. బెన్ను సైనిక పాఠశాల కలికిరి నందు 6వ తరతగి నుండి ఇంటర్ వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. సైనిక్ పాఠశాలలో పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో పాఠశాలలో ద్వితీయ స్థానం, ఇంటర్‌లో ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. ఇంటర్మీడియేట్ కళాశాలలో స్కూల్ కెప్టెన్‌గా కూడా ఎన్నికైనట్లు తల్లిదండ్రులు తెలియజేశారు. బెన్నుకు మెడికల్ సీటు రావడం వల్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూడాలి

**- ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, అక్టోబర్22, ప్రబాతవార్త;** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా చూడాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ వర్క్ పేరుతో విదులకు దుమ్మా కొట్టి వెళ్లిపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతిలేకుండా సెలవుపై వెళితే చర్యలు తీసుకోవడమేగాకుండా మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, రామాంజనేయులు, శ్రీనివాసులు, ఆయా గ్రామాల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల గడువు పెంపు

**- ప్రాజెక్టు అధికారిణి ఉమామహేశ్వరమ్మ**

**బనగానపల్లె, అక్టోబర్22, ప్రభాతవార్త:** బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకొనుటకు ఈనెల 21వ తేది వరకు ఉన్న గడువును 25వ తేది శుక్రవారం వరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు గడువు పెంచినట్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 21వ తేది వరకు ఉన్న గడువును 25వ తేది శుక్రవారం వరకు గడువును పెంచారన్నారు. ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో గల బనగానపల్లె మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఈడబ్ల్యూఎస్-1, పలుకూరు గ్రామంలో ఎస్సీ-1, అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామంలో బీసీ(బీ) కి-1, సంజామల బీసీ(డి)కి -1, కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామంలో ఎస్సీ-1 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అలాగే సంజామల ఎస్సీ-1 అంగన్‌వాడీ పోస్టు ఖాళీగా ఉందని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు అర్హతలుగా అభ్యర్థులు పదవ తరగతి పాసై ఉండాలని, అలాగే అంగన్‌వాడీ ఆయా పోస్టుకు పదవ తరగతి పాసై ఉండాలని, ఒక వేళ పదవ తరగతి వారు లేనియెడల ఎక్కువ చదివి పాసై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ జనావాసా ప్రాంతాల్లో అభ్యర్థినిలల్లో 21 సంవత్సరాలు నిండినవారు లేనిచో దిగువ వయస్సు 18సంవత్సరాల వారిని పరిగణనలోకి తీసుకోబడునన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పుట్టిన తేది లేదా వయస్సు ధృవీకరణ పత్రం, కులధృవీకరణ పత్రం, విద్యార్హత ధృవీకరణ పత్రం, పదవ తరగతి మార్కుల లిస్ట్, టీసీ అలాగే పది కంటే ఎక్కువ చదివిన మార్కులిస్ట్, టీసీ, నివాస ధృవీకరణ పత్రం, వితంతువు ధృవీకరణ పత్రం, వికలాంగులైనచో పీహెచ్‌ఏ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తు వెంట జతచేయాలని ఆమె సూచించారు. ఈ దరఖాస్తులను ఈనెల 25వ తేదిలోపు సాయంత్రం 5గంటలకు సీడీపీవో కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు.



## విద్యార్థులు పాఠశాలలో చదువుతున్న సమయంలో అక్కడ గ్రామ సభపెడతారా...

**-రెవెన్యూ సిబ్బందిపై ఆదోని సబ్ కలెక్టర్ ఆగ్రహం**

**గోనెగండ్ల అక్టోబరు 22 ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతునే సమయంలో పాఠశాల ఆవరణంలో గ్రామ సభపెడతారా అక్కడ చదువుకునే పిల్లలు ఇబ్బంది పడతారు కాదా...ఇంత చిన్న విషయాన్ని మీరు ఆలోచించలేదా చదువుకునే పిల్లలకు ఇబ్బంది కలిగించారాదని మీకు తెలియదా అని గోనెగండ్ల మండల రెవెన్యూ సిబ్బంది పై ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాటు మరోసారి జరగరాదు అంటు సిబ్బందికి సూచించారు. భూసర్వేలకు సంబంధించి సమస్యలు ఉంటే అధికారులు దృష్టకి తీసుకు రావలని కోరుతూ రెవెన్యూ అధికారులు మంగళవారం ఐరన్‌బండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల అవరణం నందు ఈ సభను రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు. అయితే మద్యహ్నాం సమయంలో గ్రామసభను పరిశీలించేందుకు గాను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్ వచ్చారు. పాఠశాల ఆవరణం నందు విద్యార్థులు చదువు కొనుచున్న సమయం లో గ్రామ సభ ఏర్పాటు చేయడం చూసి ఆయన చలించిపోయారు. ఇలా చేస్తే పిల్లల చదువుకు ఇబ్బంది కలుగుతుందని ఇలా చేయడం ఏమిటీ అని ఆయన ప్రశ్నించారు. ఆయన గోనెగండ్ల రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతులు పంటల సాగులో రాణించాలి ; ఏఓ శేషాద్రి

**- చిరుతపల్లి, ఉరుకుంద గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం**

**కౌతాళం, అక్టోబర్22, ప్రభాతవార్త;** రైతులు పంటల సాగులో రాణించాలని, ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) శేషాద్రి సూచించారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని చిరుతపల్లి, ఉరుకుంద గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు అధిక వర్షాల వల్ల పంటలకు కలిగే నష్టాలు, వాటిని అధిగమించడానికి తీసుకోవాల్సిన సూచనలు, జాగత్రలను తెలియజేశారు. అలాగే చిరుతపల్లి గ్రామంలో మహేంద్రరెడ్డి అనే రైతు పొలంలో డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగు మందులను ఎలా స్ప్రే చేసుకోవాలి, వాచింగ్ ఉపయోగాలను రైతులకు వివరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడు గ్రామస్థాయిలో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## డోన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి సుధాకర్

**ప్యాపిలి అక్టోబరు22(ప్రభాతవార్త):** డోన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి సుధాకర్‌ను ఎంపిక చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన కుమ్మరి సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సామాజిక సేవలను అందిస్తున్నదని తెలిపారు. లయన్స్‌క్లబ్ నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామని ప్రకటించారు. లయన్స్‌క్లబ్ కార్యదర్శిగా ఎన్.ప్రభాకర్‌యాదవ్, కోశాధికారిగా రాజ్‌కుమార్‌ను ఎంపిక చేశారని పేర్కొన్నారు. డోన్ నియోజకవర్గంలోని గ్రామాలలో లయన్స్ క్లబ్ సేవలను అందిస్తామని, లయన్స్ క్లబ్ విద్య, వైద్య రంగాలకు ప్రాదాన్యత ఇస్తుందని, లయన్స్‌క్లబ్ నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. డోన్ లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా ఎంపికైన కుమ్మరి సుధాకర్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు.



## అంగన్వాడీ ఆయా పోస్టులకు 25 వరకు దరఖాస్తులు పొడిగింపు

**నందికొట్కూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** నందికొట్కూరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న హెల్పర్ (ఆయా) పోస్టులకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 25 వరకు పొడిగించినట్లుగా సి.డి.పి.ఓ. కోటేశ్వరి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 21 వరకు ఉన్న గడువును 25 వ తేదీ పెంచడమైందని కావున అర్హులైన వారు ప్రభుత్వ నిభంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. 25వ తేదీ కార్యాలయం పనవేళలో సాయంత్రం అయిదు గంటల లోపు అందజేయాలని ఆమె తెలిపారు.



## ప్రతిభ కనబరిచిన నారాయణ విద్యార్థులు

**కర్నూలు విద్య, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** యస్‌జిఎఫ్ అండర్-10 రిథమిక్ జిమ్నాస్టిక్స్ పోటీలలో స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. స్కూల్ ఏజిఎం అన్వర్ బాషా అదేశాల మేరకు క్రీడల్లో రాణించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ అభినందించారు. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల గుంటూరులో ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ జిమాస్టిక్ ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో జరిగిన రిథమిక్ జిమ్నాస్టిక్ పోటీలలో ఆరవతరగతి చదువుతున్న మేధ ద్వితీయస్థానం కైవసం చేసుకోగ, నాల్గొవతరగతి చదువుతున్న నీదిశ్రీ తృతీయస్థానంలో నిలిచి గుర్తుంపు తీసుకొచ్చారు. నవంబర్‌లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఏవో రాము, ఎడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి దేవి, రాధలు పాల్గొన్నారు.




## పది లీటర్ల నాటుసారా పట్టివేత

**కొలిమిగుండ్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామంలో పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని బావి వంక వద్ద దూదేకుల పెద్ద దస్తగిరి అనే వ్యక్తి నాటుసారా అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు దాడి చేసి అతని పట్టుకుని అతని వద్ద ఉన్న పది లీటర్ల నాటుసారాను సీజ్ చేసి కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రమేష్‌బాబు తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- తహసీల్దార్ సతీష్**




**హోళగుంద, అక్టోబర్22, ప్రభాతవార్త:** భూ సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ధ్యేయమని హోళగుంద తహసీల్దార్ సతీష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వన్నూరు గ్రామ పంచాయతీ నందు రీ సర్వే భూ సమస్యల పరిష్కార కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో గ్రామసభలు ఏర్పాటుచేసి రైతులు సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. దాదాపుగా వన్నూరు గ్రామంలో 30 దరఖాస్తులను స్వీకరించారు. వీలైనంత త్వరగా భూ సమస్యలను పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇవే కాకుండా వేరే భూ సమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తెలపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారదమ్మ, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, రీ సర్వే డీటీ ముకుందరావు, వీఆర్వోలు ప్రహ్లాద్, నాగరాజు, సూరాంజనేయులు, సర్వేయర్లు నాగరాజు, ఆనంద్, గోవిందు, శ్రీనివాస్, జయమ్మ, ప్రియాంక, రాజేశ్వరి, గ్రామస్తులు వెంకట్రామిరెడ్డి, నాగిరెడ్డి, వేణుగోపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హోళగుంద నుండి వలసబాట పట్టిన కూలీలు

**హోళగుంద, అక్టోబర్22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని అయోధ్యనగర్‌లో దాదాపుగా 180 నుండి 200 కుటుంబాలు వలసబాట పట్టారని గ్రామ ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పనులులేక కూలీలు గిట్టుబాటుకాక, కూలీ పనులులేక పొట్టచేత పట్టుకొని ఒక లారీ, మూడు చిన్న టిప్పర్లల్లో బెంగుళూరు, గుంటూరు, హైదరబాద్ తదితర ప్రాంతాలకు వలసబాట పట్టారు. ఇంటి దగ్గర పెద్ద వాళ్లను విడిచి తమ పిల్లల చదువును కూడా అర్థాంతరంగా ఆపివేసి తీసుకువెళ్లారు. అప్పుచేసి పంట పొలాల్లో సాగుచేసిన పంట విస్తృతంగా కురిసిన వర్షాలతో పత్తి, మిరప, ఉల్లి తదితర పంటలు నష్టపోయామన్నారు. అందుకోసమే వేరే ప్రాంతానికి వెళ్లి కూలీ చేసైనా అప్పు చెల్లించవచ్చనన్నారు. గ్రామంలోని కుటుంబ పోషణ భారంగా మారిందని వారు వాపోయారు. అధికారులు తగు చర్యలు చేపట్టి వలస కూలీలను నివారించి ఉపాధి పనులు కల్పించాలని వారు పేర్కొన్నారు.



## గొర్రెల,మేకల పెంపకందార్ల నూతన కమిటీ ఎన్నిక



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**

గొర్రెల, మేకల పెంపకందార్ల సమాఖ్య రాష్ట్ర మాజీ చైర్మన్ వై నాగేశ్వర్‌యాదవ్ సభ అధ్యక్షత కర్నూలునగరంలోని పశుసంవర్ధకశాఖ పశువైద్యశాల కార్యాలయంలో గొర్రెల, మేకల పెంపకందార్ల నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. కర్నూలు జిల్లా కమిటీ సభ్యులు వైస్ చైర్మన్ గుర్రప్ప యాదవ్, జడిపిటిసి సుంకన్న, రామాంజనేయులు, డైరెక్టర్లు ఎం కె మద్దిలేటి, కె రాముడు, కె అయ్యన్న యాదవ్, హనిమిరెడ్డి, యగంధర్ ప్రసాద్, శ్రీనివాస యాదవ్, కుపేంద్రయాదవ్, మద్దయ్య యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, ఎన్ చంద్రశేఖర్ మొదలగు వారు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. కార్యక్రమానికి కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, శ్రీయుతులు డా.బాలమద్దయ్య, బి మురళిమోహన్, పి జి రాంపుల్లయ్య యాదవ్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

# పీఎంశ్రీ పాఠశాలల్లో 21 రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**- కెమిస్ట్రీ ల్యాబ్‌లు, ఆటస్థలాల పనులను త్వరితగిన పూర్తిచేయాలి**
**-ప్లే గ్రౌండ్, ఫర్నిచర్ లేని పాఠశాలల వివరాలు సమర్పించండి : జిల్లా కలెక్టరు**




**కర్నూలు విద్య, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పీఎంశ్రీ పాఠశాలల్లో నిర్ధేశించిన 21 రకాల మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా విద్యాశాఖాధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సునయన అడిటోరియంలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ) అంశంపై మండల విద్యాశాఖాధికారులు, పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ స్కూల్స్ హెచ్‌ఎంలు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ప్రొగ్రామ్ కింద ఫేజ్-1 అండ్ 2లో 52 పాఠశాలలను గుర్తించడం జరిగిందని ఫేజ్-1 కింద రూ.1.24 కోట్లతో 8 కెమిస్ట్రి ల్యాబ్‌లు, 29 పాఠశాలల్లో రూ.1.45 కోట్లతో ప్లే ఫీల్డ్‌లను అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు అదేశించారు. పూర్తి అయిన పనులకు వెంటనే బిల్స్ అప్లోడ్ చేయాలని ఏపీడబ్ల్యుఐడిసి ఇంజనీర్లను అదేశించారు. ఫేజ్-2 కింద కూడ పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందని కలెక్టరు పేర్కొన్నారు. అలాగే నిర్ధేంచిన విధంగా 52 పాఠశాలల్లో తాగునీరు. టాయిలెట్‌లు, ఫరి ్నచర్, ఇంటర్నెట్, ల్యాబ్ తదితర 21 రకాల వసతులు తప్పనిసరిగా కల్పించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఒక యాప్ ద్వారా సేకరించి తనకు పంపాలని కలెక్టరు డిఈఓను అదేశించారు. 52 పీఎంశ్రీ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్స్ పనితీరుపై కలెక్టరు హెచ్‌ఎంలను అరాతీశారు. కౌతాళం, పెద్ద కడబూరు, వెల్దుర్తి, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల్లో తాగునీటి సమస్య ఉందని ఆర్వోవాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని సంబంధిత పాఠశాల హెచ్‌ఎంలు కలెక్టరు దృష్టికి తెచ్చారు. 52 పీఎంశ్రీ పాఠశాలల్లో ఆర్వోవాటర్ ప్లాంట్‌ల పనితీరుపై ఏఈలు వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఎస్ఈని అదేశించారు. అలాగే ఫర్నిచర్ లేని పాఠశాలల వివరాలను సమర్పించాలని హెచ్‌ఎంలను అదేశించారు. ప్లేగ్రౌండ్ లేని పాఠశాలల హెచ్‌ఎంలు, సంబంధిత ఆర్డీఓలు సబ్ కలెక్టర్లకు సమస్యల ప్రతిపాదనలను ఇవ్వాలని ప్రభుత్వ భూమిని గుర్తించి ఆట స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్‌ఆర్ఈజిఎస్ కింద చేయగలిగిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని అదేశించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలల్లో జిల్లా పరిషత్ నుండి చేయగలిన పనులు చేయాలని కలెక్టరు జడ్పీ సిఈఓను అదేశించారు. పదవతరగతిలో ప్రతి విద్యార్థి పాస్ అయ్యేవిధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని కలెక్టరు సూచించారు. పదవ తరగతి విద్యారు ్థల కోసం త్వరలో సెంట్రల్ బేస్డ్‌వర్చువల్ తరగతుల బోధనకు చర్యలు తీసుకుంటున్నామని బాగ బోధించేవారు అసకి ్త ఉన్న ఉపాధ్యాయులు ముందుకు రావాలని కలెక్టరు కోరారు. ఆ దిశగా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించాలని డిఈఓకు సూచించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టరు చల్లా కళ్యాణి, ఆర్డీఓలు సందిప్‌కుమార్, భరత్ నాయక్, జడ్పీ సిఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలను రెండు వారాలలో పరిష్కారం



**గోనెగండ్ల అక్టోబరు 22 ప్రభాతవార్త**
గ్రామ సభలలో వచ్చే భూసమస్యలను రెండు వారాలలో పరిష్కారిస్తామని సబ్ కలెక్టర్ మౌర్య భరధ్వాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో భూసమస్యల పరిష్కరంకోసం ఏర్పాటు చేసిన గ్రామ సభ కు సబ్ కలెక్టర్ హజరయ్యారు. గ్రామంలోని రైతులు నుంచి 66 ఫిర్యాదు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసర్వేలు జరిగిన గ్రామాలలో సమస్యలు రావడంతో ఈ గ్రామ సభలు కలెక్టర్ ఏర్పాటు చేశాడని ఆయన అన్నారు. చిన్న సమస్యలనుల అప్పటి కప్పుడే పరిష్కరిస్తామని కొన్ని సున్నత సమస్యలను అందరితో ఆలోచించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.
**ఇన్‌చార్జి సర్వేయర్‌కు నోటీసులు:** ఐరన్‌బండ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభకు మండల ఇన్‌చార్జి సర్వేయర్ అబ్దుల్ వహబ్ హజరు కాకపోవడంతో సబ్ కలెక్టర్ సీరియస్ అయ్యారు. గ్రామ సభకు హజరు కాని కారణంగా నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన



**పత్తికొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త**
పట్టణంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారి వెంకట్రాముడు ఆద్వర్యంలో మంగళవారం సమాచార హక్కు చట్టం2005 చట్టంలో ఉండే వివిధ అంశాల మీద రైతులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ వెంకట్రాముడు మాట్లాడుతూ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్‌నంబర్లను ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచడం జరిగిందని చెప్పారు. అలాగే అర్జీదారుడు అడిగిన సమాచారం నిమిత్తం కార్యాలయంలో ఉన్న సమాచారం మేరకు అర్జీదారులకు 30రోజుల గడువు లోపల సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి అధికారి యంత్రాంగంలో పారదర్శకత్వం జవాబుదారితనం తీసుకురావడం కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ భాషా, రుక్సానా, రైతులు పాల్గొన్నారు.

### వార్త ప్రభావం..
## ఏడిఏ కార్యాలయ గోడౌన్ గేటుకు తాళం వేసిన అధికారులు..!



**పత్తికొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త :**
పట్టణంలో 'ప్రభుత్వ కార్యాలయం స్థలాన్ని కబ్జా చేస్తున్నా పట్టించుకోని ఏడిఏ' అనే శీర్షిక మంగళవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఇందుకు స్పందించి వ్యవసాయ అధికారులు మంగళవారం ఉదయం వ్యవసాయ ఏడిఏ ఆదేశాల మేరకు ఏడిఏ కార్యాలయ గోడౌన్ గేటుకు మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు తాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు కేటాయించిన స్థలంలో ఎవరైనా కబ్జాలకు పాల్పడినా, అందుకు ప్రోత్సహించినా అట్టివారు ఎంత పెద్ద అధికారులైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. వారిపై క్రిమినల్ కేసులు పెట్టడానికి వెనుకాడమన్నారు.

## చెంచు గిరిజన మహిళా బయమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కొత్తపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండల కేంద్రమైన చెంచుగూడెంలో నివాసం ఉంటున్న విభిన్న ప్రతిభావంతురాలైన చెంచు గిరిజన మహిళ కొత్తపాటి బయమ్మకు ప్రభుత్వ పింఛన్ ఇచ్చి అన్నివిధాలుగా ఆదుకోవాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ అధికారులను కోరారు. మంగళవారం కొత్తపల్లి చెంచుగూడెంలో తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక రెండుకాళ్లు పూర్తిగా అంగవైకల్యం కలిగి ప్రభుత్వ పింఛన్ రావడానికి అన్ని అర్హతలు కలిగి ఉన్న పింఛన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న చెంచు గిరిజన మహిళా కొత్తపాటి బయమ్మకు 50 కిలోల బియ్యం, కిరాణం సరుకులు, రెండు చీరెలు, రూ.2 వేలు డబ్బు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు గిరిజన మహిళా బయమ్మకు రెండుకాళ్లు పూర్తిగా అంగవైకల్యం కలిగి ఉన్న పింఛన్ రాకపోవడం చాల బాధకరమని ఆమె భర్త రమేష్ పక్షవాతంతో బాధపడుతున్నాడని అన్ని విధాలుగా బయమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బయమ్మకు ప్రభుత్వ పింఛన్ వచ్చేవరకు అధికారులకు కనువిప్పు కలిగేలా ప్రతినెల నెల పింఛన్ లాగ రూ.2 వేల డబ్బులు, కిరాణం సరుకులు ఇస్తానని మానవత్వం కలిగిన ప్రతిఒక్కరు నల్లమల అడవుల్లో నివసించే చెంచు గిరిజనుల్లో తినడానికి తిండిలేక ఉండడానికి ఇల్లులేక ఆకలితో అలమటిస్తు బయమ్మలాంటి చాలమంది ఉన్నారని మానవత్వం కలిగిన ప్రతిఒక్కరు మానవతా వాదులు వారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించాలని, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## తుమ్మలూరులో బెల్టు విక్రయాలపై దాడులు
**-వ్యక్తి అరెస్టు - రిమాండ్**



**పాములపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో మంగళవారం ఎస్ఐ సురేష్‌బాబు తమ సిబ్బందితో కలిసి బెల్టు విక్రయాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో గ్రామానికి చెందిన లక్ష్మన్ గౌడ్ అనే వ్యక్తి బెల్టు విక్రయాలు చేపడుతుండగా 18 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి అరెస్టుచేసినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దు



**పాములపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
ప్రజలు చట్టవ్యతిరేక పాల్పడవద్దని ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని భానుముక్కల గ్రామంలో పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూ తగాదాలు, అస్తిపం పకాలు, వివాహేతర సంబంధాలు, గోడవలకు దారితీస్తాయని తెలిపారు. పిల్లలు సెల్‌ఫోన్ వాడకం ఎక్కువైందని తల్లి దండ్రులు కనిపెట్టుకోవాలని ఏదైనా అన్‌లైన్ క్లాసులు ఇతర అవసరతలు ఏవరితోనైనా మాట్లాడాలన్న మీ సమక్షంలోనే పిల్లలు సెల్‌ఫోన్ వాడాలని ప్రత్యేక రూంల్లో ఎట్టి పరిస్థితుల్లో వాడరాదని సూచించారు. అన్‌లైన్ గేమ్ ్స, అన్‌లైన్ లోన్ల వల్ల నష్టపోతున్నారని వివరించారు. రోడ్డుభద్రతకు సంబంధించి హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలని ఓవర్‌లోడ్ ఆటోల్లో ప్రయాణించరాదని డ్రంక్‌అండ్ డ్రైవ్ చేయరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. సైబర్ క్రైం రక రకాలుగా జరుగుతున్నాయని వాటిని నమ్మవద్దని సూచించారు. కొత్త చట్టాలు కఠినంగా ఉన్నాయని చెప్పారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెగుళ్ళపై రైతులకు అవగాహన



**చాగలమర్రి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పంటలపై వచ్చు తెగుళ్ళపై రైతులకు మండల వ్యవసాయశాఖ అధికారి రంగనేతాజి అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మండలంలోని ముత్యాపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఏఓ మాట్లాడుతు అధిక వర్షాల వలన వరి, మినుము పంటలలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. వర్షం నీరు నిలవకుండా మురుగు నీటి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలని మొక్కకు పోషకాల లోపం ఉండకుండా 5 శాతం యూరియా, పోటాష్ పిచికారి చేయాలి, అధిక నీటి నిల్వ ఉన్న పొలాలలో నీటిని తీసివేసి ఇనుము దాతు లోపం రాకుండా ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రా.లీ.నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పశువైద్యాధి సాయిబాబ సబ్సిడి కింద పశుదాణ సరఫరా మరియు పశువులకు వేయించి నట్టల నివారణ మందు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రీసర్వేలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభల నిర్వహణ

**- కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్**
**- ఎస్.బోయినపల్లిలో రీసర్వేలో వచ్చిన భూసమస్యల పరిష్కార కార్యక్రమం**



**వెల్దుర్తి, అక్టోబర్22, ప్రభాతవార్త**
రీసర్వేలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించేందుకే ఈ గ్రామసభలను నిర్వహిసు ్తన్నట్లు కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో మంగళవారం మండల తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు కర్నూలు ఆర్డీఓ ముఖ్యఅతిథిగా హాజరై రైతులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోరుతూ ఈ గ్రామసభలను ఏర్పాటుచేసిందన్నారు. ఏమైనా భూ సమస్యలు ఉంటే వీటి ద్వార పరిష్కరించుకోవాలని ఆయన రైతులను కోరారు. దాదాపుగా రైతుల నుంచి 22 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి, విఆర్వోలు ఉమ్మన్న, ప్రసాద్, సచివాలయం రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
**- సివిల్ సప్లయ్ గోడౌన్‌ను తనిఖీ చేసిన కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్**
మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన ఉన్న సివిల్ సప్లయ్ గోడౌన్‌ను మంగళవారం తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సివిల్ సప్లయ్ గోడౌన్‌లో స్టాకు వివరాలను అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్‌కార్డు దారులకు అందించే నిత్యావసరవస్తువుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ అన్నారు.

## డెంగూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తత కలిగి ఉండాలి

**- తేజ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ఆదినాగేష్**



**ఆదోనిలీగల్, అక్టోబర్22, ప్రభాతవార్త;** ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీలో ఉన్న తేజ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టంర ఎ.ఆదినాగేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వాతావరణ ప్రభావం వల్ల వర్షాలు వస్తుండడంతో ప్రజలు, పిల్లలు కరెంట్ ఫోల్స్ వద్దకు వెళ్లకూడదన్నారు. చలికి వృద్ధులు, పిల్లలు కూడా ఉన్ని దుస్తులు ధరించాలని సూచించారు. వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. తాజా ఆహారం, వేడివేడిగా ఉన్న ఆహారాన్నే భుజించాలన్నారు. ఆరోగ్యం దేవుడిచ్చిన వరమని, దానిని భద్రంగా జాగ్రత్తగా కాపాడుకోవాల్సి న అవసరం మన చేతుల్లోనే ఉందన్నారు. షుగర్ వ్యాధిపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలంలో వైద్యుల సూచనల మేరకు చికిత్సలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని భద్రంగా కాపాడుకోవాలన్నారు. పిల్లలు కూడా తమ ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ఇష్టారాజ్యంగా మనం తినే ఆహారంలో అజాగ్రత్తగా ఉంటేవ ఆ్యధులు మాత్రం కచ్చితంగా సోకుతాయ్నారు. సకాలంలో తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలు ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన కోరారు.

## రతన్‌టాటా సేవలు మరువలేనివి



**ఆదోని, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటా చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి తీరని లోటు అని ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, మాజీ ప్రిన్సిపల్ అయ్యప్ప, వైస్ ప్రిన్సిపల్ బాలస్వామిలు అన్నారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాలలో రతన్ టాటా గురించి స్మరించుకుని కళాశాలలో సదస్సును ఏర్పాటు చేశారు. ముందుగా రతన్‌టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్‌టాటా వ్యాపార రంగంలో విజయవంతంగా దూసుకెళ్లారన్నారు. అలాగే ఎంతో మంది పేదలను ఆదుకున్నారన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, గోవిందు, నిఖీల్, ఈరన్న, యల్లప్ప, వెంకటరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 50ఏళ్ల పిడిఎస్‌యు అర్ధశతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలి




**ఆలూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త**
నవంబరు 5న విజయవాడలో జరిగే 50ఏళ్ల పిడిఎస్‌యు అర్ధశతాబ్దోత్సవ సభను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో అర్ధశతాబ్దోత్సవ సభ జరుగుతుందన్నారు. 1975లో జరిగిన రమేజాబి ఘటనపై పిడిఎస్‌యు ఉద్యమించిన ఫలితంగానే మహిళలను అరెస్టు చేస్తే సాయంత్రం 6గంటలలోపు విడుదల చేయాలనే చట్టం వచ్చిందన్నారు. పిడిఎస్‌యు విద్య, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. గతంలో క్యాపిటేషన్, మేనేజ్‌మెంట్ ఫీజులకు వ్యతిరేకంగా చేసిన పోరాటం ద్వారా ప్రభుత్వాలే కూలిపోయాయన్నారు. పిడిఎస్‌యు నాయకులను ఉత్పత్తి చేసే కేంద్రంగా ఉందని ఈ సంస్థలో పనిచేసిన నాయకులు అనేక ప్రజాసంఘాల్లో వారి పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం పనిచేస్తున్నారన్నారు. బలమైన ఉద్యమాలే ప్రజల హక్కులను కాపాడతాయని ఉద్యమాలు నిర్మించేందుకు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి, కోలశంకర్, స్నేహలత, మారోజు వీరన్నలాంటి అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని ఆశించారు. ఈ నెల 24న ఉస్మానియా యూనివర్సిటీలో, నవంబరు 5న విజయవాడలో జరిగే సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలుక అధ్యక్షులు, హనుమేష్, మల్లీనాయక్, ఉపాధ్యక్షులు దుర్గానాయక్, సురేష్, చంద్రశేఖర్, ఈరన్న, కృష్ణ, చందు, శివశంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 41,733 హెక్టార్లల్లో శనగ పంట సాగు



**కొలిమిగుండ్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఆర్‌ఎస్‌కే భవనంలో మంగళవారం కోవెలకుంట్ల డివిజన్ వ్యవసాయశాఖ ఏడీ ఏ.సుధాకర్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్ల డివిజన్ పరిధిలో 41,733హెక్టార్లల్లో శనగ పంటను సాగుచేస్తున్నారని తెలిపారు. అయితే డివిజన్ పరిధిలో 44,373 హెక్టార్లకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నమన్నారు. రైతులు శనగ పంటను సాగుచేసే ముందు విత్తన విత్తన శుద్ధి తప్పకుండా చేయాలని ఆయన తెలియజేశారు.

## నేలతలమర్రి, నల్లచెలిమిల గ్రామాల్లో పొలం పిలుస్తుంది..



**దేవనకొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నేలతలమర్రి, నల్లచెలిమిల గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు ఆద్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పత్తి పంట, మిరప పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం నుండి ఏడిఎ గిరీష్ మాట్లాడుతూ మిరప పంటలో ఎకరాకి జిగురు అట్టలు 10 చొప్పున పెట్టుకోవడం వలన రసం పీల్చు పురుగులు ఈ అట్టలకు ఆకర్షణకు గురై జిగురు అట్టకి అతుక్కుని చనిపోతాయన్నారు. కావున ఈ విధంగా పురుగు ఉధృతిని రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందన్నారు. అలాగే వేపనూనె 2.5ఎంఎల్ వాటికి కలుపుకుని మరియు తెగులకు ఎ45 2.0ఎంఎల్ వాటర్ కలుపుకుని స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ రవి, తలమారి ఎంపిటిసి విజయభాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజు, ఏఈఓ వి రంగన్న, విఏఏ సురేంద్ర, ఎంపిఈఓ వినయ్, గ్రామరైతులు పాల్గొన్నారు.

## 25న నగరపాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఈనెల 25న నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు సుంకేసుల రోడ్డు ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నూతన కౌన్సిల్ హాల్‌లో మేయర్ బి వై రామయ్య అధ్యక్షతన సమావేశం జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటి మేయర్లు, స్టాంటింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు సమావేశానికి హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో 6 తీర్మాణాలు పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని కమిషనర్ వెల్లడించారు.

## పిహెచ్‌సిని అకస్మికంగా తనికీ చేసిన డియంహెచ్‌ఓ



**నంద్యాల, అక్టోబరు 22, ప్రభాతవార్తప్రతినిధి**
మహానంది మండలంలోని తిమ్మాపురము పిహెచ్‌సిని జిల్లా వైద్యాదికారి వెంకటరమణ అకస్మికంగా తనికీ చేశారు. మంగలవారము మహానంది ప్రాదమిక అరోగ్య కేంద్రానికి వైద్యదికారి తనికీ చేసి అక్కడున్న సిబ్బందిపలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా అరోగ్యసిబ్బంది సమయ పానల పాటించాలని లేని చో కఠిన చర్యలు తీసుకోవడము జరుగుతుందని చెప్పారు. అరోగ్య కేంద్రములో ఓపి విబాగాన్ని మరియు అక్కడున్నటువంటి రోగులకు వారికి అందే సేవలు మరియు చికిత్సలు మందులు వారి పట్ల వైద్యాదికారి, మరియు అరోగ్య సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు అరోగ్యకేంద్రాములో జాతీయ అరోగ్య మిరము కుటుంబ సంక్షేమ కార్యక్రమాలైఇసిమెటిరియల ప్రదర్శనను అవగామన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విదముగా ప్రదర్శించలేనిన లేనిచో కఠిన చ్యలు తీసుకోవడము జరుగు తుందని హెచ్చరించారు. కాన్పువార్డును పరిశీలించి కాన్పుకొరకు వచ్చే ప్రతి గర్బిణీ స్త్రీని వీలైనంత వరకు నార్మల్ డెలివరీ అయ్యేవిదముగా జాగ్రత్త వహించవలెనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలెనని లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గొర్రెల పెంపకందారుల జిల్లా పాలక వర్గ సభ్యులుగా కోసిగి రాముడు ఎన్నిక..

**- ఉమ్మడి జిల్లా గొర్రెల సహకార సంఘం డైరెక్టర్‌గా ఏకగ్రీవం..**



**కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**
కర్నూలు ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘానికి జరిగిన ఎన్నికల్లో జిలా ్ల డైరెక్టర్‌గా కోసిగికి చెందిన కురువరాముడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కురువ రాముడు తెలిపారు.. సహకార సంఘంల చట్టం 1964 అలాగే నిబంధనలనుఅనుసరించి మంగళవారం కర్నూలులోని కో-ఆపరేటివ్ షీప్ బీదర్స్ యూనియన్ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉన్న430 గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి.. ఈ ఎని ్నకలకు సంబందించి కోసిగికి చెందిన కురువ రాముడుని పాలక వర్గ సభ్యునిగా ఎన్నికైనట్లు అధికారులు ధృవీకరించారు.. ఈ మేరకు మంగళవారం కర్నూలులోని పశు సంవర్ధకశాఖ, పశువైద్యశాల కార్యాలయంలో పాలక వర్గంతో పాటు సభ్యునిగా రాముడు ప్రమాణా స్వీకారం చేసాడు..

## జూడో పోటీల్లో శ్రీనవనంది విద్యార్థులకు బంగారు పథకాలు



**నందికొట్కూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**
ఇటీవలే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో నందికొట్కూరు శ్రీనవనంది హైస్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచి బంగారు పథకాలు, రజత పథకం సాధించచినట్లుగా పాఠశాల చైర్మన్ బద్దుల శ్రీధర్ తెలిపారు. మంగళవారం జరిగిన అభినంధన సభలో ఆయన మాట్లాడుతు హిమజ (-40 విభాగంలో)బంగారు పథకం, పురంధర్(-45 విభాగంలో) బంగారు పతకం, కె.చార్లెస్ (-60 విభాగంలో) రజత పతకం సాధించారని, నవంబర్‌లో జరుగబోవు జాతీయ పోటీలలో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.నరసప్ప. కో-ఆర్డినేటర్ డి.మౌలాలి, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులకు సవాల్ విసురుతున్న బంకు..!?

**నంద్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల మున్సిపల్ అదికారులంటే అందరికి అలుస అనే రీతిలో తయారు అయింది. వారు చేసే ఘన కార్యాలయాల వల్ల ప్రతి ఒక్కరికి సుకనగా మారారని తెలుస్తోంది. ఎందు కంటే అక్కడ చిరు వ్యాపారులు అదికముగా ఉన్నారు. వారు ఒక్కడ పడితే అక్కడ బంకులను ఏర్పాటు చేసుకుని వ్యాపారులు సాగిస్తున్నారు. అయితే అదే సమయంలో కాల్వలపై బంకులు గ్రిల్‌తో ఏర్పాటు చేసుకుంటే తప్పని సరిగా మున్సిపల్ శాఖ అనుమతి తీసుకోవాలని కాని అదికారికంగా ఎవరి అనుమతులు ఉండవు కాని రాత్రికి రాత్రే అన్ని జరిగి పోతుంటాయని సమాచారము అలాంటిదే మొన్న నూనెపల్లెలో వెలసిన బంకు, నేడు అదే రీతిలో శ్రీనివాసనగరులో గ్రిల్‌తో బంకు వెలసింది. కాని దానిన కదల్చాలంటే ఎవరికి దమ్ము చాలదము లేదని విమర్శలు ఉన్నాయి. వివరాలోకి వెళ్లితే నంద్యాల మున్సిపల్ అదికారులు అంటే అందరికి చిన్న చూపు అయిందని అనుకుంటున్నారు, నిబందనలు పాటించకుండా కాసులకు కక్కుర్తి పడటముతో అక్రమార్కులు అదికారులను లెక్క చేయడములేదని అరోపనలు వినిపిస్తున్నాయి. ప్రదాన రహదారుల్లో కాల్వలపై అనుమతి లేకుండా బంకులు ఏర్పాటు చేయరాదు. కాని కొందరు అదికారులు సిబ్బంది వారి వద్ద లాలూచి పడి రహస్య ఒప్పందాలు చేసుకోవడముతో కాల్వలపై యద్దేశ్చగా నిర్మాణాలు వెలస్తున్నాయనే వాదనలు వినిపిస్తోన్నాయి. గతంలోనూనెపల్లె లో ప్రదాన రహదారిపై ఓ బంకు ప్రజలకు ఇబ్బందిగా ఉందని సాక్షాత్తు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చినా అ బంకును అక్కడి నుండి ఇంచి కదల్చలేక పోయారు. దానిని ఒక్క అడుగు ముందుకు తరలించలేక పోయారు అదికారులుఅ నాడు కూడా ఖనా బంకును టచ్ చేయండి చూద్దామని సవాల్ వచ్చాయి. దానిని తాకడానికి ఎవరిక దౌర్యము లేదని చెప్పి దాని యజమాని సవాల్ విసిరారు. అదే తరహాలో శ్రీనివాస నగరులో ని శ్రీనివాసకాంప్లెక్సు వద్ద నిబందనలకు విరుద్దంగా కాల్వపై ఐరన్‌తో చేసిన బంకులు వెలశాయి నిబందన ప్రకారము అనుమతులు లేకుండా ఎలాంటి ఐరన్ బంకు ఏర్పాటు చేయరాదు. కాని అక్కడ అవి వెలశాయి.అయితే దానిని కదల్చడానికి ఎవరికి దౌర్యము చాలదు. కనీసము టచ్ చేసిచూడాలని బంకులు మీసాలు వెలివేస్తోంది. కొందరు అదికారులు సిబ్బంది చేతివాటము ప్రదర్శించడము అ బంకు మీసాలు రోయ్యల మాదిరిగా వెలిశాయి.ఎవరికి ఎమి ఇవ్వాలో అది ఇచ్చామని నన్ను ఇక్కడి నుండి కదిలించే సత్తా మున్సిపల్ అదికారులకు ఏమాత్రము లేదని అ బంకు యజమాని మీసాలు తిప్పుతూ అన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైన ఇక్కడ డబ్బులు ఉంటే ఏపని అయినా సులువుగా జరుగుతోందిని అంటున్నారు. మొత్తం మీద అ బంకు మీసాలు మున్సిపల్ అదికారులు కత్తిరించగలరా?అనేది ప్రశ్నార్ధకము?



# గొర్రెల కాపరి.. అదృశ్యం..!

**- మూడు రోజులుగా కనిపించని వైనం..**
**- పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు..**

**కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త**

గొర్రెలను మేపే గొర్రెల కాపరి అదృశ్యమయ్యాడు.. రోజు మాదిరిగానే గొర్రెలను మేపడానికి వెళ్లిన కాటగేని నరసయ్య అనే గొర్రెలకాపరి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆచూకి కోసం మంగళవారం పోలీసులను ఆశ్రయించారు..కోసిగి మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన కాటగేని లింగారెడ్డి అనే వ్యక్తికి కొన్ని గొర్రెలు ఉండడంతో రోజు తనమూడో కుమారుడైన నరసయ్య సమీపంలోని కొండ మైదానంలో గొర్రెలను మేపేవాడు.. కాగా గురువారం అనగా ఈ నెల17వ తేదిన ఉదయం రోజు మాదిరిగానే గొర్రెలను మేపడానికి కొండప్రాంతంలోకి వెళ్లాడు.. కాగా సాయంత్రం ఇంటికి తిరిగిరాకపోయేసరికి తన పెద్దకుమారుడు గొర్రెలను ఇంటికి తీసుకుని వచ్చాడు.. తన మూడో కుమారుడు ఆలస్యంగా వస్తాడేమేననితల్లిదండ్రులు అనుకున్నారు.. కానీ రెండు, మూడు రోజులు పాటు ఇంటికి రాలేదు.. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు నరసయ్య కోసం తమకు తెలిసి వారినందరిని వాకాబు చేసారు.. బంధువుల ఇళ్లకు వెళ్లి కూడా వెతికినట్లు, అతని మిత్రులనుకూడా విచారించామని తెలి పారు.. కానీ ఎక్కడ కూడా తన కుమారుడి ఆచూకి లభించలేదన్నారు.. చేసేది లేక చివరకు పోలీసులను ఆశ్రయించి తన కుమారుడి ఆచూకిని కనిపెట్టాలని ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఎక్కడైన తన కొడుకు కనిపిస్తే వెంటనే సెల్: 961862275, 6305557900 అనే నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు..



## గంజాయి సైబర్‌క్రైమ్ లపై.. 3కె రన్



**నందికొట్కూరు,అక్టోబర్ 22,ప్రభాతవార్త:**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను జ్ఞాపకం చేసుకుంటు మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి పటేల్ సెంటర్ వరకు గంజాయి మరియు సైబర్‌క్రైమ్ లపైన 3కె రన్ ను పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, డాక్టర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో పట్టణ సి.ఐ..ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం మాట్లాడుతు గంజాయి మరియు సైబర్‌క్రైమ్ నేరాలకు యువత దూరంగా ఉండాలని అంతేకాక ప్రభుత్వ పరిపాలనలో అడుగులో అడుగు వేద్దాం భావితరాల భవిష్తత్తుకు నాంది పలుకుదామని వారు తెలిపారు. భవిషత్తును నాశనం చేసే గంజాయిని పారద్రోలాలని, గంజాయి వాడడం వలన మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైన గంజాయి అమ్మన సేవించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నేర చరిత్ర కలిగిన వారికి సమాజంలో గుర్తింపు ఉండదని కావున చట్ట వ్యతిరేక విధానాలను పారద్రోలుదామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మండ్ల రామిరెడ్డి, రవికుమార్, ఆర్.ఎం.పి. వైద్యులు రమణ, వనజ, శ్రీనువాసులు, సిబిఎన్ నాయకులు యేసేపు, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## 12 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**- రూ.1.68లక్షల నగదు స్వాధీనం**



**ఆలూరు రూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త:**

ఆలూరు మండలం అరికెర సమీపంలో పేకాట స్థావరం పై దాడిచేసి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వెంకట్రామయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ వెంకట్రామయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ఆలూరు ఎస్ఐ జి.వి.నరసింహులు, సిబ్బందితో కలిసి దాడులు చేశామని ఇందులో 12 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్‌చేసి వారి వద్ద నుండి రూ.1,68,750ల నగదును, నాలుగు కార్లు, నాలుగు బైక్‌లు, తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య తెలియజేశారు. ఇందులో ప్రధాన ముద్దాయి ప్యాపిలి మండలం బోయినపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అలాగే నేమకల్లుకు చెందిన చంద్ర, పచ్చరపల్లె గ్రామానికి చెందిన బాబు, అరికెర గ్రామానికి చెందిన శ్రీను అనే నలుగురు ముద్దాయిలు ఆట మొదలుపెట్టారని తెలిపారు. వీరితోపాటు మరో ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పత్తికొండ డివిజన్‌లో ఎక్కడైనా పేకాట నిర్వహించినట్లయితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేదిలేదని డీఎస్పీ వెంకట్రామయ్య హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ జానివాకర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## రౌడియిజం, గుండాయిజం వంటి దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- మహానాకబంది నిర్వహించిన కర్నూలు పోలీసులు**
**- కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్**

**కర్నూలు విద్య, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**

కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మదుసూదన్ గౌడ్ తన పరిధిలోని శరీన్‌నగర్‌లో మహానాకబంది నిర్వహించారు. ఈనాకబందిలో 6 మంది సిఐలు, 6 మంది ఎస్ఐలు, 60 మంది పోలీసులు పాల్గొన్నారు. రౌడిషీటర్లు, అనుమానస ్పద వ్యక్తుల ఇళ్ళల్లో దాడులునిర్వహించారు. 7 మంది రౌడీషిటర్లకు కౌన్సింగ్ చేశారు. కర్నూలులోని శరీన్‌నగర్‌లో ఎలాంటి దృవపత్రాలు లేని 15 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు పట్టణంలో రాత్రి పగలు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా ఏవరైనా దౌర్జన్యాలకు పాల్పడితే వదిపెట్టె ప్రసక్తిలేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర ్భంగా శరీర్ నగర్‌లో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీతో పాటు సిఐలు మధుసూదన్‌గౌడ్, పవన్ కుమార్, ప్రవీణ్‌కుమార్, పార్థసారధిరెడ్డి, లక్ష్మయ్య, బాషా, ఎస్ఐలు అమీర్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, మోహన్‌కిశోర్‌రెడ్డి, గోపినాధ్, చంద్రశేఖర్‌రెడ్డి, మన్మద్ విజయ్, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**- ప్రతి వినతి సిఎం క్యాంపు కార్యాలయానికి**
**- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 22,ప్రభాతవార్తః**

ఇది ప్రజల ప్రభుత్వమని ప్రభుత్వం అందించే పథకాలు పార్టీలకతీతంగా అర్హత గల ప్రతి ఒక్కరికి అందిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. మంగళవారం రుద్రవరం మండల ప్రజా పరిషత్ భవనంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించార. ఈవేదికకు ముఖ్య అతిథిగా హాజరయి ప్రజల వద్దను పెద్ద సంఖ్యలో వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడతూ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన ప్రతి వినతిపత్రం డైరెక్ట్‌గా సిఎం క్యాంపు కార్యాలయానికి తీసుకెళ్తామన్నారు. అక్కడి నుండి సబంధిత అధికారులు రావడం జరుగుతుందని వినతిపత్రం ఇచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని హామి ఇచ్చారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామిల ప్రకారం అభివృద్ధి పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో సిసిరోడ్లు, డ్రైనేజీలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఇది ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం అని మీతో శభాష్ అనిపించుకునే పనులు చేస్తామన్నారు. ఎన్నికల హామిలు అన్ని నేరవేరుస్తామని పార్టీలకతీతంగా సర్పంచ్‌లు, ఎంపీటిసిలు, జడ్పీటిసిలు, ఎంపీపీలు అందరు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది అయినా కూడ మాట ఇచ్చిన ప్రకారం మెగా డిఎస్సీ వదలడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఈ ఐదు సంవత ్సరాలు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ, ఎమ్మార్వో మల్లిఖార్జునరావు, మండలస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల కొరకే ప్రజాదర్బార్

**-ఎమ్మెల్యే బి వి**



**నందవరం, అక్టోబర్ 22, ప్రభాతవార్తః** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల కొరకే ప్రజాదర్బార్ నిర్వహించిందని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరంలో స్థానిక మార్కెట్ అవరణం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ప్రజా సమస్యల కొరకు 400 టోకన్లు ప్రజలకు అందజేశారు. ఒక్కో సమస్యకు ఒక్కో టోకన్ చొప్పున మండలంలో 330 సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రతిఒక్క అధికారి తమ సొంత సమస్యలుగా భావించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు అదేశించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలనైనా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. నందవరం మండలంను అభివృద్ధి చేయడమే తనయొక్క లక్షణం అన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్నరాముడు, క్లస్టర్ ఇంచార్జీ కాశీం వలి , ధరా ్మపురం గోపాల్, జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, చామలగూడూరు వెంకటరామిరెడ్డి, నందవరం మండల నాయకులు జె పుష్పావతి, దేశాయ్ గురురాజరావు, మాధవరావుదేశాయ్, దేవళ్ళ లక్ష్మన్న, బార్గవ్, పూలచింత బండే గురుస్వామి, మాచాపురం నడిపి పీర్ల సాబ్, పెద్దవలి, ఇబ్రహింపురం, శంకరమ్మ, కైరవాడి వీరారెడ్డి, కురువ వీరేష్, డీలర్ బజారి, గంగవరం గొల్ల బసప్ప, హరిజన శాంతిరాజు, జోహరాపురం గజేంద్రారెడ్డి, పెద్ద తిప్పారెడ్డి, పెద్దకొత్తిలి సోమన్న, శ్రీరాముడు, ఆచారి, చిన్నకొత్తెలి బ్రహ్మనందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగలదిన్నె ఈరన్న, జబ్బార్‌సాబ్, గురుజాల శివారెడ్డి, రాయచోటి రామకృష్ణారెడ్డి, మిట్టాసోమాపురం వెంకటేష్, వీరేష్, కనకవీడుపేట సర్పంచ్ ఉదయ్ గౌడ్, కనకవీడు రఘుమూర్తిస్వామి, చామలగూడూరు చాకలి చంద్ర, హలహర్వి నాగరాజు, దావీదు, జగ్గాపురం నరసింహులు, ధర్మాపురం బొట్టు రంగన్న తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు సమస్యదారులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాసమస్యల పరిష్కారవేదిక

**- ఎంఎల్‌ఏ జయసూర్య**



**పగిడ్యాల, అక్టోబరు 22, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో నెల కొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాసమస్యల వేదిక నిర్వహించడం జరుగుతుందనీ ఎంఎల్‌ఏ జయసూర్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాల తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ప్రజాసమస ్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఏ జయసూర్య హజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు ప్రజాసమస్యల పరిష్కారవేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చాలా కాలంగా సమస్యలు నెలకొన్నాయనీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీంతో వాటిని పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళ్లడంజరుగుతుందన్నారు. బ్రిటీష్‌హాయాంలో పొందపరిచిన రస్తాలు, అదేవిధంగా చుక్కల భూములకు సంబంధించిన వాటి సమస్యున్నాయనీ, వాటికి పరిష్కరించేందుకు ప్రభుత్వం జీవోలు జారీచేయడం జరిగిందన్నారు. పొలం వద్ద రస్తాలకు సంబంధించి ఎవ్వరుకూడాను అభ్యంతరం చెప్పరాదన్నారు. ప్రజాసమ్యల వేదికను ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలను ఉంటే ప్రజాసమస్యల పరిష్కారవేదిక దృష్టితెచ్చిన వాటిని సంబంధిత అధికారులు నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ఎంఎల్‌ఏ జయసూర్య అన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, పంచాయతీ కార్యద్శి ఉపేంద్రారెడ్డి, గ్రామసచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మాంద్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, లోకానందరెడ్డి, బొగ్గుల దామోధరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇల్లు

**కొలిమిగుండ్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వర్షానికి ఓ ఇల్లు కూలింది. వివరాల మేరకు ఎస్సీ కాలనీలోని ఇరికమాను లక్ష్మిదేవి తన కుమారుడితో కలిసి జీవనం చేస్తుండేది. అయితే మంగళవారం రాత్రి 7గంటలకు కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోయింది. ఈ ప్రమాద సమయంలో లక్ష్మిదేవి పక్కింట్లో ఉండగా కుమారుడు బస్టాండ్‌కు వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితురాలు లక్ష్మిదేవి కోరుతున్నారు.

## మహిళలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

**- జాయింట్ కలెక్టరు బి నవ్య**



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**

మహిళలపై వేదింపులకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తేలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు డా.బి నవ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సునయన అడిటోరియంలో మహిళలుపనిచేసే చోట వారిపై జరిగే లైంగిక వేదింపులు, హింస, వివక్ష, వ్యతిరేకత నిర్మూలనపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకటశేషాద్రి, స్త్రీశిశు సంక్షేమశాఖ పిడి వెంకటలక్ష్మీ లైంగిక వేదింపులు కమిటీ చైర్మన్ డా.మాధవీశ్యామల, న్యాయవాది నాగలక్ష్మీ, జిల్లాస్థాయి మహిళా అధికారులు, దిశా వన్ స్టాఫ్ పోలీస్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పొదుపు సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ విశాఖ కేసు మార్గనిర్దేశాల ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేదింపుల నివారణకు కమిటీలు ఏర్పాటు కావడం జరిగిందని సదరు కమిటీలు పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేదింపులపై పోరాడేవని 2013లో సంవత ్సరం తరువాత వచ్చిన చట్టాలను ఇంకా బలోపేతం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ప్రభుత్వ/ ప్రైవేట్ కార్యాలయాల్లో 10 మందికి మించి ఉంటే ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీని తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనివల్ల తప్పుచేయాలన్న ఆలోచన వచ్చిన కూడ నిలువరించే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ సదరు కమిటీ దాటివచ్చిన కూడ చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని ఏవరిని ఉపేక్షించే అవకాశం లేదని తద్వారా ఉద్యోగానికి కూడ ముప్పు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ స్త్రీ లేనిదే మనకు మనుగడ లేదన్నారు. ఎప్పుడైతే మహిళా అర్ధరాత్రి బయటకు వెళ్లి ఇంటికి స్వచ్ఛగా తిరిగి వస్తుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని జాతిపిత మహాత్మగాంధీ చెప్పిన మాటలను గుర్తుచేశారు. ఆర్టికల్స్ 14, 15, 19, 21 అధారంగా పోష్ యాక్టును తయారుచేయడం జరిగిందన్నారు. మహిళాపై ఎటువంటి వేదింపులు జరిగినా పాతకేసులను కూడ కమిటీ తీసుకొని పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. అంతకుముందు డా.మాధవిశ్యామల, ప్రేమ, నాగలక్ష్మీ, పోస్ యాక్టు అమలు చట్టాలపై కార్యక్రమానికి హాజరయిన మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం జాయింట్ కలెక్టరు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పని ప్రదేశాల్లోమహిళలపై జరిగే లైంగిక హింస వేదింపుల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్‌లను అవిష్కరించారు. కార్యక్రమంలో లైంగిక వేదింపుల కమిటీ సభ్యులు మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పివైరెడ్డి అగ్రో ఇండస్ట్రీలో సిఐడి తనికీలు



**నంద్యాల, అక్టోబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల పట్టణంలోని ఉన్న మాజీ యంపి యస్‌పివైరెడ్డి అగ్రో ఇండస్ట్రీలో ఎపి సిఐడి అదికారులు అకసికమకంగా తనికీలు చేపట్టారు. మంగలవారము ఉదయము సిఐడి అదికారుల ఎస్పి వైరెడ్డి అగ్రో ఇండస్ట్రీలోకి ప్రవేషించి ఇక్కడున్నవాటిని చెక్ చేయాలనట్లు సమాచారము. అక్కడ చాలా కాలంనుండి లిక్కరుకు సంబందించిన స్పిరిట్ తయారు అవుతుంది. దానిని చెక్ చేయడానికి సిఐడి అదికారులు రావడము జరిగింది.అయితే తనికీలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నట్లు సమాచారము ఇక్కడ తనికీలు గురించి అదికారులు ఎలాంటి విషయాలు బయట పెట్టక పోవడము జరిగింది.

## రిసర్వేలో భూ సమస్యల పరిష్కారానికి కృషి

**: రెవెన్యూ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి**
**: ఆత్మకూరు మండల తహాశీల్దార్ రత్నరాధిక**
**: మండలంలో భూ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకరాండి**



**ఆత్మకూరు, అక్టోబర్22,ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాలలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై పరిష్కారం చేసే విదంగా గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహాశీల్దార్ రత్నరాధిక పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో రెవెన్యూ గ్రామ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల ఎంపిపి నల్లకాల్వ తిరుపాలమ్మ, గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కొండలరావు, గ్రామ నాయకులు దినకర్‌రావులు హజరైయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతుల సమస్యలు భూ సమస్యలపై రిసర్వేలో జరిగిన తప్పు ఒప్పులను సరిచూసుకే విదంగా భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో ఆత్మకూరు మండల పరిధిలో నెలకొన్న భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోని వచ్చే విదంగా ప్రజలు రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ సమస్యలు రైతుల వివరాలు పేర్లు చేర్పులు, మార్పులు ఆధార్‌కార్డు నమోదు, ఇతర భూ సమస్యలపైనే తక్షణమే పరిష్కార మార్గం చూపే విదంగా రెవెన్యూ అధికారులు పనిచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ రాజశేఖర్, గ్రామ సర్వేరులు, టిడిపి నాయకులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా భానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 18 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి తెలుగుగంగ కాల్వకు 12 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 3 వేల క్యూసెక్కులు, కేసీసీ ఎస్కేప్ ఛానల్ కాల్వకు 3 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర మంగళవారం తెలిపారు. ఇదిలా ఉండగా భానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల పెంచారు.

# అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

**- 24 సచివాలయాల్లో క్యాంపులు ఏర్పాటు - 25వ తేది వరకు పలు రకాల సేవలు**
**- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 22, ప్రభాతవార్తః**

నగరంలో పలు సచివాలయాల్లో ప్రారంభమైన అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 25వ తేది వరకు 24 సచివాలయాల్లో అధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని బయోమెట్రిక్ అప్డేట్, చిరునామా, మొబైల్ సంఖ్య వంటి తదితర వివరాల మార్పులు చేర్పులు చేసుకోగలరని సూచించారు. పదేళ్ల దాటిన పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్టేడ్ చేసుకోవాలని తెలిపారు. అధార్ క్యాంపులు నిర్వహించే సచివాలయాలు కుమ్మరి నాగన్న మట్టం వీధి సచివాలయం-11, ఓల్డ్ ఈద్గా గేరి సచివాలయం-13, కాళికమ్మ స్ట్రీట్-18, పెద్ద పడఖాన-21, ఉస్మానియా కళాశాల-25, ఖడక్ పురా-27, నర్సింహారెడ్డి నగర్-119, హాబీబ్ముబారక్ నగర్-34, బుధవారపేట-39, ఇందిరమ్మ గృహాలు-45, మాధవినగర్-52, గడ్డ స్ట్రీట్-16, అబ్బాస్‌నగర్ -69, షరీన్ నగర్-75, రాఘవేంద్రనగర్-79, నిర్మల్‌నగర్-88, అయ్యప్పనగర్-89 రాజీవ్ గృహకల్ప-93, ఎన్టీఆర్ కాలనీ-95, మామిడాలపాడు -98, విష్ణుటౌన్ షిప్-106, ఆశోక్‌నగర్-120, ధర్మపేట-122, గౌలిగేరి-129 సచివాలయాల్లో అధార్ క్యాంపులుంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

